www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 9 ఏప్రిల్ 2023
5

జిల్లా ఎస్‌పిగా శ్రీధర్ నియామకం

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా సుసర్ల శ్రీధర్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్‌పిగా బాధ్యతలు నిర్వర్తించిన సుధీర్ కుమార్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా ఎస్‌పిగా బదిలీ అయ్యారు. ఆయన రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి ఎస్‌పిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పిగా నియమితులైన శ్రీధర్ గతంలో అమలాపురం డిఎస్‌పిగా పనిచేశారు.



ఎస్.శ్రీధర్, ఎస్‌పి

తాగునీటి కోసం ఎదురుచూపు

- ఏటిబాడవలో ప్రజల అవస్థలు
- పూర్తి కాని జలజీవన్ పనులు
- అపరిశుభ్రంగా పంచాయతీ పరిసరాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

వేసవిలో ప్రజలు తాగునీటి అవసరాలకు తీర గ్రామమైన పాశర్లపూడి లంకలో ఏటిబాడవ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పితాని వారి మెరక, బొర్నువారి వీధి, అంబేద్కర్ నగర్ కాలనీల ప్రజలు తాగునీటి కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. తాగునీరు రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నారనే మాటే కాని పది నిమిషాల మించి ఇవ్వకపోవడంతో కుళాయి వద్ద పడిగాపులు పడుతున్నారు. దీంతో పాశర్లపూడిలంకలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు ప్రతిపాదనలు పైపులు పూర్తి కాక పైపులు పాతాకా ఆవరణలో ముఖుగుతున్నాయి. పలుచోట్ల మంచినీటి ట్యాప్ ల వద్ద మురికి గుంటలు ఉండడంతో తాగునీరు కలుషితమవుతోంది. దీంతో వివిధమైన అనారోగ్యాలు సంభవిస్తాయా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో మూడేళ్ల నుంచి ఇన్‌ఛార్జి కార్యదర్శి బాధ్యతలు నిర్వహించడంతో మంచినీటి సమస్య తీవ్రతపై వారు దృష్టి సారించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీలో నిత్యం 100 నుంచి 150 మంది వరకు వివిధ సమస్యలపై రాకపోకలు సాగిస్తున్నా, పంచాయతీ పరిసరాలు చెత్త , ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయి మొక్కలు తో అపరిశుభ్రత తాండవిస్తోంది. దీని పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

మంచినీటి కోసం ఉన్న బిందెలు, ట్యాప్ వద్ద ఉన్న మురుగునీరు

స్కూల్ ఆవరణలో జల జీవన్ మిషన్ పైపులు

అధికారులు చర్యలు చేపట్టాలి

ఏటి బాడవలో తాగునీరు పూర్తిస్థాయిలో పూర్తిస్థాయిలో అందడంలేదు. దీంతో తాగునీటి కోసం అవస్థలు పడుతున్నాము. కుళాయి నీరు తక్కువ సమయం రావడంతో ట్యాప్ పరిసర కుటుంబాలకు అందని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నా.

-మట్టా సంపదరావు, ఏటి బాడవ, పాశర్లపూడిలంక

తాగునీటికి సరఫరాకు సమయపాలన లేదు

తాగునీరు సరఫరాకు సమయపాలన లేదు. దీంతో ఏ సమయంలో తాగునీరు సరఫరా చేస్తారో తెలియడం లేదు. తాగునీటి కోసం పనులు మానుకుని ఎదురుచూపులు చూడవలసి వస్తుంది. తాగునీటిని ఉదయం పూట సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- మట్టా శ్రీనివాస్, కూలి, ఏటి బాడవ, పాశర్లపూడి లంక

కోతకు సిద్ధమైన వరి చేలు

- 90 శాతం బొండాల రకం సాగు
- 10 శాతం శ్రీవిద్య రకం సాగు
- దిగుబడిపై రైతుల ఆశాభావం

వరిచేలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాళ్వా సాగు చేపట్టిన రైతులు కోతలకు సిద్ధమవుతున్నారు. ఈ సారి పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించే పంట మరో వారం రోజుల్లో కోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. కె.గంగవరం మండలంలో 15,656 ఎకరాల్లో, రామచంద్రపురం మండలంలో సుమారు 20వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ ఏడాది బొండాల రకానికి మంచి ధర ఉండటంతో రైతులంతా బొండాల రకం వైపు మొగ్గు చూపారు. దీంతో 90 శాతం వరకు రైతులు రకాన్ని సాగు చేశారు. మిగిలిన 10 శాతం మంది రైతులు 11 21 శ్రీవిద్య రకాన్ని సాగు చేశారు. శ్రీవిద్య రకం ఎప్పటికే పూర్తిగా పండి కోతకు సిద్ధంగా బొండాల రకం మరో ఒకటి రెండు వారాల్లో కోతకు సిద్ధమవుతుందని వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు. ఈసారి బొండాల రకానికి ఆశించిన ధర వస్తే గిట్టుబాటు అవుతుందని మరికొందరు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. దాళ్వాలో మొదటి రెండు నెలలు కొంత నీటి ఎద్దడి ఏర్పడిన తట్టుకున్న రైతులు తరువాత బోర్లతోనూ నీటి సరఫరా చేసుకొని దాళ్వా పంటను పూర్తి చేశారు. ఈసారి రైతులు ఆశించిన ధర లభిస్తుందని పంటలు దిగుబడి కూడా ఆశించిన విధంగా వస్తాయని రైతన్నలు భావిస్తున్నారు. మరోవైపు వాతావరణంలో మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా గింజలు గట్టిపడి మరింత వేగంగా కోతకు వరిచేలు సిద్ధమయ్యే అవకాశం ఉందని అధికారులు రైతులు భావిస్తున్నారు.

ముగిసిన 'కోటిపల్లి రేవు వేలం గడువు

వేలం నిర్వహించని అధికారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి - ముక్తేశ్వరం గోదావరి రేవుకు గడువు పూర్తయినా ఈ ఏడాది వేలం నిర్వహించలేదు. కె. గంగవరం మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో కోటిపల్లి రేవును నిర్వహిస్తారు. ప్రతి ఏటా మార్చిలో బెండర్లు పిలిచి బహిరంగ వేలం నిర్వహిస్తారు. ఏప్రిల్ ఒకటి నుంచి రేవు వేలం దారునికి అప్పగించడం పరిపాటిగా జరుగుతుంటుంది. ఈ ఏడాది మార్చిలో అధికారులు టెండర్లు పిలవకపోవడం విశేషం. ఆయితే ఏప్రిల్ నెల వచ్చినాఇప్పటికీ కోటిపల్లి రేవుకు వేలం నిర్వహించలేదు.

కోటిపల్లిరేవు

చర్యలు చేపడతాం

నెల రోజులుగా కోటిపల్లి రేవుకు వేలం నిర్వహించకపోవడంపై కె.గంగవరం ఎండిఓ ఎన్.శ్రీనివాస్‌ను వివరణ కోరగా రేవుకు సంబంధించి తనకు సరిగా తెలియదన్నారు. దీనిపై మండల అడ్మినిస్ట్రేటివ్ అధికారి సంప్రదించాలని తెలిపారు. మండల సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసులును వివరణ కోరగా ఏప్రిల్ 15లోగా వేలం నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నామన్నారు. దీనిపై జిల్లా అధికారులతో సంప్రదించి బహిరంగ వేలం నిర్వహించేందుకు చర్యలు చేపడతామని వివరించారు. గత ఏడాది బహిరంగ వేలం లో రూ.60 లక్షలు కోటిపల్లి రేవు వల్ల సమకూరింది.

రక్తదాన శిబిరాల ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-అమలాపురం

రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమనిఅమలాపురం రూరల్ సి. ఐ. వీరబాబు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని కెట్టిబత్తుల సిద్ధార్థ యువజన సేవా సమితి అధ్యక్షుడు వార అభిలాష్ ఆధ్వర్యంలో అమలాపురం ఏరియా ఆసుపత్రిలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం రూరల్ సిఐ వీరబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కింతాడ మధు, యల్లమెల్లి డేవిడ్ రాజ్, పెనుమాల ఈశ్వర్, ఇళ్ల రాజేష్, కొప్పిశెట్టి బన్ను, శ్రీరామ్, మెండి చంటి, నూరి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

మలికిపురం ఎస్ఐగా సురేంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -రాజోలు

మలికిపురం ఎస్ఐ గా జి.సురేంద్ర శనివారం బాధ్య తలు స్వీకరించారు. ఆయన మాట్లా డుతూ ప్రజలంతా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజలంతా తమకు సహకరించాలన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హరికోటి శాస్త్రి పి.గన్నవరం బదిలీ అయ్యారు.

జి.సురేంద్ర

బాల బాలాజీ ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానంలో శనివారం హుండీ లెక్కించారు. స్వామి వారికి దర్శనం, లడ్డు విక్రయం ద్వారా రూ.లక్ష 72 వేల 232, నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా రూ.96,325 మొత్తం రూ.2 లక్షల 68 వేల 548 ఆదాయం సమకూరినట్టు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎంకెటి.నాగ వరప్రసాద్ తెలిపారు. 3659 మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారని, 3,041 మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.

మండపేటలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

క్రీస్తు బోధనలు అనుసరణీయం

ప్రజాశక్తి-మండపేట

క్రీస్తు బోధలు అనుసరణీయమని పలువురు ప్రముఖులు అన్నారు. పట్టణ పరిధిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం మం డపేట, రాయవరం మండలాల పాస్టర్ ఫెలోషిప్ ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గ రాణిలు పాల్గొన్నారు. జిల్లా పాస్టర్ ఫెలోషిప్, జిల్లా అధ్యక్షులు బిషప్ డాక్టర్ డానియల్ పాల్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని క్రైస్తవులు, పాస్టర్లు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించినట్లు మన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

దాళ్వా అనంతరం సాగుచేసే అపరాలు, పచ్చిరొట్టకు అవసరమైన విత్తనాలను రైతుల కోసం 50 శాతం సబ్సిడీతో అందజేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో అపరాలు వేయాలనుకునే రైతులు మినుములు, పెసలు, జనుము విత్తనాలు 50 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు చల్లడం వల్ల చేలు సారవంతమవుతాయన్నారు. పిల్లిపెసర, జనుము విత్తనాలు ఈనెల 15 నుంచి అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు ఆర్‌బికె ల వద్ద వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

కార్టూన్ 'నిజం'

ఘనంగా బుల్లియ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య పుట్టినరోజు సందర్భంగా వేడుకలను శనివారం ఆ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో బుల్లియ్యకు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. అనంతరం కేకు కట్ చేసి బుల్లియ్యకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ దశాబ్దాల పాటు టిడిపికి అంకితభావంతో సేవలందిస్తున్న బుల్లియ్య ను కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వద్దులకు, పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దొమ్మా నాగబాబు, అంబాజీపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీను రాజు, గుడాల పణి, అయినవిల్లి మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, బొంతు పెదబాబు గణపతి వీర రాఘవులు, గంగుమళ్ళ వీరభద్రరావు, జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మట్టపర్తి భారతి, మాచవరం సర్పంచ్ నాగ బత్తుల శాంతకుమారి సుబ్బారావు చిన్న విజయారావు, పెదపూడి శ్రీను,సంసాని పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పరమేశ్వరరావుకు మాజీ మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన మాజీ ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ పరసా పరమేశ్వరరావు మాతమూర్తి చిట్టికాసులు ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీమంత్రి పినిపే విశ్వరూప్ సూర్యారావు శనివారం మృతురాలు చిట్టికాసులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పరమేశ్వరరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాడి నర్సింహరావు, గొలకోటి దొరబాబు, నారాయణరావు, కాలే బుజ్జి, రాము, చిక్కాల అంజిబాబు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కాపవరం మండల పరిషత్ స్కూల్ విద్యార్థులు కిడ్నీ బాధితురాలికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని విరాళాలు సేకరించి కిడ్నీ బాధితునికి సాయం చేశారు. మొహమ్మద్ షకీరా భాను అనే యువతికి 2 కిడ్నీలు పాడైపోయింది. ఆమె తండ్రి భాష డ్రైవర్. తల్లి వహీదా తన కిడ్నీ ఇవ్వనున్నారు. ట్రస్ట్ ఫౌండేషన్‌కు అదనంగా రూ.6 లక్షలు అవసరమైంది. ఈ విషయాన్ని స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కక్కల శ్రీనివాసు తెలుసుకుని ప్రధానో పాధ్యాయులు నాగలక్ష్మితో మాట్లాడారు. ఈ విషయాన్ని ప్రజా ప్రజాప్రతినిధులకు తెలియ జేశారు.ఉ పాధ్యా యులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆధ్వర్యంలో బాధితురాలి తండ్రి భాషకి రూ.20,240 అందజేశారు.

కాపవరంలో సాయం అందజేస్తున్న విద్యార్థులు

చికిత్స నిమిత్తం..

అమలాపురం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చికిత్స కోసం పలువురు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలో 9వార్డు కు చెందిన సుంకర నాగేశ్వరరావుకు రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయి. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ 6వార్డ్ కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి , 7వ వార్డ్ కౌన్సిలర్ గండి దేవి హారిక ఫౌండేషన్ ద్వారా శనివారం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.20వేలు వైద్య ఖర్చుల కోసం సాయం అందించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకోవా లన్నారు. వారి కుమార్తె ఉన్నత చదువుల కోసం సహాయ పడాలని ఆమె కోరారు.

అమలాపురంలో సాయం అందజేస్తున్న దృశ్యం

నిర్మానుష్యంగా ఆలమూరు రోడ్డు

పెరిగిన ఎండ తీవ్రత

నిర్మానుష్యంగా మారిన రోడ్లు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు ఉదయమే వివిధ కార్యక్రమాలను ముగించుకుని మధ్యాహ్నం ఎండ తీవ్రత నేపథ్యంలో ఇళ్లకే పరిమితమవుతున్నారు. శనివారం సుమారు 39 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కావడంతో వద్దలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. వేసవిని దృష్టిలో ఉంచుకుని చల్లని పానీయాలు తాగడం, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే గొడుగు, తలపాగా, టోపీ ధరించడంతోపాటు కాటన్ దుస్తులు వినియోగించాలని వైద్యులు సూచి స్తున్నారు. ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తు న్నారు.అంతేకాకుండా పనిచేసే ప్రదేశంలో కార్మికులు, ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు బెంటు తదితర రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని చెబుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

'జగనన్నే మా భవిష్యత్తు'లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. వివరాలు ఇవి..

మామిడికుదురు(పి.గన్నవరం) ప్రజాసంక్షేమం వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పోతవరం గ్రామంలో శనివారం పార్టీ మండల కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలోఎంఎల్‌ఎ చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని ఐదు ప్రశ్నలను లబ్ధిదారులకు వివరించారు. ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ చైర్మన్ నక్కా కృష్ణవేణి, మండల అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్ వడలి కొండయ్య, ఎంపిటిసి సభ్యులు పులపర్తి రాజారావు, మోకా శ్రీనివాసరావు, గ్రామ శాఖ మోకా శ్రీనివాసరావు, మట్టపర్తి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ గుత్తుల దాసు, ఎన్.దినబాబు, పిల్లి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అయినవిల్లి** శంకరాయగూడెంలో వైసిపి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే తొత్తరమూడి, మాగాం, కొండుకుదురు, వీరవల్లి పాలెం గ్రామాల్లో జె సిఎస్ ఇన్‌ఛార్జి పులిదిండి ప్రభాకర్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాగాం సర్పంచ్ కాశి సత్యనారాయణ, మట్టపర్తి పండు, గుత్తుల నాగబాబు, పెట్ట జగన్, కాశీ విశ్వనాథ రాజు, తాటిపాక జోషి కుమార్, ముత్తబత్తుల సహదేవ్, వారలక్ష్మి నరసింహం తదితరులు పాల్గొన్నారు.**ఆలమూరు** సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో నవశకానికి నాంది పలికారని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపిపి, వైసిపి నేత తోరాటి రాంబాబు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం వివిధ గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లుతో కలిసి వారు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాకు జమ కావడం చరిత్రలోనే సువర్ణాధ్యాయమని వారు కొనియాడారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ డోర్ స్టిక్కర్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు యజమడల నాగేశ్వరరావు, దొండపాటి చంటి, యు.సుందర విజయం, జాంపోలు మాణిక్యం, సుంకర కామరాజు, వాసన రాజు, తోరాటి దుర్గారావు, వెంకన్న, వై.త్రిమూర్తులు, పలువురు గృహ సారథులు సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది రెండో రోజు శనివారం ఆయా గ్రామాలలో ఇంటింటా నిర్వహించారు.విలసవిల్లిలో సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి,వైసిపి కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,పార్టీ నాయకులు,సచివాలయ కన్వీనర్లు,సారథులు,వాలంటీర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. **మండపేట** కేశవరం లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఆర్‌జికి రమణ, కొల్లి సుబ్రహ్మణ్యం, పుండమట్ల వీరేంద్ర, పలుకూరి వెంకట్రావుబాబు పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ చిట్టూరి సతీష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజా అభిప్రాయ సేకరణ చేసి లబ్ధిదారుల మొబైల్ ఫోన్ నుండి మిస్డ్ కాల్ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్లి నాడు-నేడు కరపత్రాలను చదివి ఇంటింటికి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ జెసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతవరంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ చిట్టిబాబు

చెన్నపల్లిలో లబ్ధిదారునికి పథకాలను వివరిస్తున్న ఎంపిపి లక్ష్మణరావు

నంది అవార్డు విజేతలను అభినందిస్తున్న దృశ్యం

పురస్కార గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఉగాది పురస్కారాల సందర్భంగా ఫౌనికల్ నత్యంలో కె.గంగవరం విద్యార్థులకు నంది అవార్డులు లభించాయి. కె.గంగవరం లోని శ్యాంప్రసాద్ స్కూల్ కి చెందిన విద్యార్థినులు గంగా పాత్రల వేద వర్షిత, కోడూరి మోహిని ప్రియ వీరిలో ప్రదర్శించిన ఫౌనికల్ నత్యాలకు రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డులు దక్కించుకున్నారు. వీరిరువురిని విజయవాడలో శ్యాంప్రసాద్ స్కూల్ ఘనంగా సన్మానించారు. ఎంఇఒ ఎ.నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, నృత్యం, చిత్రలేఖనం వంటి రంగాల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

క్షతగాత్రులను తరలిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ఐదుగురు యువకులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైజాగ్ నుండి రాజమండ్రి వైపు వెళుతున్న కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకు వెళ్లి కొబ్బరి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురి యువకులకు తీవ్ర గాయాలు అయినట్టు పోలీసులు తెలిపారు. స్థానికులు పోలీసులు వివరాల మేరకు, కాకినాడకు చెందిన ఎల్ బన్నీ, కౌశిక్, ప్రవీణ్, భరత్, సూర్యలు, కలిసి విశాఖపట్నం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో తన స్నేహితుడు సూర్యని దింపి వెళ్లేందుకు వస్తుండగా గండేపల్లి గ్రామం దాటిన వెంటనే పెట్రోల్ బంకు సమీపంలో ముందుగా వెళ్లే వాహనం ఒకసారిగా అడ్డం రావడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి పొలాల్లో దూసుకెళ్లిందని డ్రైవింగ్ చేస్తున్న బన్నీ తెలిపాడు. వీరిని వెంటనే 108 ఎన్‌హెచ్ 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కారులో బెలూన్స్ ఓపెన్ అవడం వల్ల ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు. తల్లిదండ్రులు కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఆస్పత్రికి బయలుదేరారని తెలిపారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం గాడిమొగ పంచాయతీ గోపాలపురం వద్ద ఒక ట్రాక్టర్ అదుపుతప్పి ట్రక్కుతో సహా రోడ్డు చెంతనే ఉన్న ఇంటిలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో మనుషులు ఉన్నప్పటికీ తృటిలో ప్రాణాపాయం తప్పింది.

రైల్వే స్టేషన్ ఆవరణలో ఉరివేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలో రైల్వే స్టేషన్ ఆవరణలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతి చెందాడని తుని పట్టణ ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు. శనివారం సాయంత్రం స్టేషన్ ముఖద్వారం పక్కన ఇనప రాడ్డుకు ఉరి వేసుకుని ఉన్నట్లుగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి ఎస్ఐ మురళీమోహన్ తన సిబ్బందితో వచ్చి పరిశీలించారు. మృతుని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అస్సాం రాష్ట్రానికి చెందిన సంజయ్ బర్మన్ గుర్తించారు. స్థానిక విఆర్‌ఓ సమక్షంలో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తుని పట్టణ సి ఐ ఎం. నాగ దుర్గారావు తెలిపారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గోపాలపురం

వేర్వేరు కారణాలతో పురుగు మందు తాగిన ఇద్దరు వ్యక్తులు, మందు బిళ్లలు తిని ఒక వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరికి గోపాలపురం సిహెచ్‌సిలో శనివారం వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. వారి బంధువులు తెలిపిన వివరాలు ఇవి.. గోపాలపురం మండలం తొక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుర్రం సత్తిబాబు భార్య, వారి తరపు వారి వేధింపుల కారణంగా మనస్థాపంతో పురుగు మందు తాగినట్లు తెలిపారు. గోపాలపురానికి చెందిన డి. దుర్గాప్రసాద్ వివాహం కాలేదని పురుగుమందు తాగాడు. దేవరపల్లి మండలం చిన్నాయగూడెం గ్రామానికి చెందిన ఒక వివాహితరాలు ఆమె తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై షుగర్ కు సంబంధించి సుమారు 60 బిళ్లలు మింగినట్లు తెలిపారు. వీరు ముగ్గురు ను గోపాలపురం సిహెచ్‌సికి తీసుకువచ్చారు. పేషంట్ల ఆరోగ్య పరిస్థితి బట్టి మెరుగైన వైద్యం కొరకు రాజమహేంద్రవరం ప్రభుత్వా ఆసుపత్రికి తరలిస్తామనిడాక్టర్ చైతన్య తెలిపారు. తెలిపారు. శుక్రవారం రెండు పాయిజన్ కేసులు రాగా అందులో ఒక కేసు చెందిన వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

మహిళ అదృశ్యంపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ఏడిద గ్రామానికి చెందిన చింతల దివ్యకి సంవత్సరం క్రితం వెంకట అనే అతనిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే వివాహం అయినప్పటినుంచి వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈనెల 1న దుళ్లలోని దివ్య వాళ్ల అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. మర్నాడు ఉదయం దివ్య అమ్మమ్మతో కలిసి తల్లి వద్దకు మండపేట ఆటోలో కలువపువ్వు సెంటర్‌కు వచ్చింది. ఆటో దిగి డబ్బులు ఇస్తున్న సమయంలో దివ్య బస్టాండ్ వైపు నడుచు కుంటూ తన భర్త వద్దకు వెళుతున్నానని చెప్పి తిరిగి రాలేదు. బంధువులు, తెలిసినవారు, చుట్టుపక్కల వెతికిన ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి ఈశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌నగర్‌లో చోరీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం విద్యుత్ నగర్‌లో సత్తి రామచంద్ర మూర్తి ఇంటిలో క్రింద పోర్షన్ లో అద్దెకు ఉంటున్న కుడిపూడి బాలకృష్ణ శుక్రవారం స్వగ్రామం పాలగుమ్మి కి భార్య పిల్లలతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. శనివారం ఉదయానికి పై ఫ్లోర్ లో ఉంటున్న ఇంటి యజమాని సత్తి రామచంద్ర మూర్తి క్రిందికి వచ్చినప్పుడు అద్దెకు ఉంటున్న బాలకృష్ణ ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించారు. వెంటనే ఆయనకు సమాచారం అందించారు. బాలకృష్ణ వచ్చి అతని ఇంటి తలుపులు తెరిచి బీరువాలో సామగ్రి చెల్లా చెదురుగా పడి ఉండడం గమనించి చోరీ జరిగింది అని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. డిఎస్‌పి మాధవ రెడ్డి ఆదేశాలతో అమలాపురం టౌన్ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కెవివి.సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

యానాం వార్తలు

ఎంఎల్ఎ అశోక్ ను సత్కరిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

ఎంఎల్ఎ అశోక్‌కు మున్సిపల్ ఉద్యోగుల సత్కారం

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గంలో మునిసిపాలిటీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు బకాయి జీతాలు విడుదలకు కృషి చేసిన ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు మున్సిపాలిటీ సిబ్బంది శనివారం తన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ అశోక్ మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మున్సిపాలిటీకి సంబంధించి 12 నెలల బకాయి జీతాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా 8 నెలల జీతాలు తక్షణమే విడుదల చేయించారు. మిగిలిన బకాయి జీతాలు కూడా త్వరలోనే అందేలా చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొన్నాల మూర్తి, బొడ్డు రమణ, దవులూరి సర్వేశ్వరరావు, తోట వీరభద్రరావు, చెక్కల సత్యనారాయణ, లంక సుబ్బారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాడి సత్తిబాబును సన్మానిస్తున్న బిసి సేన సంఘం నాయకులు

బిసి సేన ప్రధాన కార్యదర్శిగా మల్లాడి సత్తిబాబు

ఆంధ్ర ప్రదేశ్ బీసీ సేన సంఘం ప్రధాన కార్యదర్శిగా యానాం ప్రాంతానికి చెందిన మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం తిరుమల తిరుపతిలో జరిగిన సమావేశంలో బీసీ సేన నాయకులు మాట్లాడుతూ యానాం ప్రాంతానికి చెందిన మల్లాడి సత్తిబాబు బీసీ కులాలు,సంఘాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆ సంఘ ప్రధాన కార్యదర్శిగా సత్తిబాబుని నియమిస్తున్నట్లు ప్రకటించారు.మల్లాడి సత్తిబాబును యానాం నియోజకవర్గ ఎస్సీ,బీసీ కులాల ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

డంపింగ్ యార్డ్ పొగతో ఇబ్బందులు

యానాం పట్టణ పరిధిలో స్థానిక 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కనకాల పేట డంపింగ్ యార్డ్ నుండి దట్టమైన పొగలు రావడంతో చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు సేకరించిన చెత్తను వాహనాలతో అక్కడికి తరలించి కాల్చి వేయడంతో దట్టమైన పొగ వల్ల వాహన దారులు, గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ వేరే చోటకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్ నుండి వస్తున్న పొగ

సంబరాలు కాదు.. సేవలు కావాలి..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సంబరాలు కాదండి... సేవలు కావాలండి అంటూ ఉమ్మడి జిల్లాలల ప్రజలు అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో మూడు జిల్లాలుగా విభజించిన విషయం విదితమే. తాజాగ ఏడాది పూర్తికావటంతో మూడు జిల్లాల్లోనూ అధికారులు వేడుకలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి ఏడాదిలో సాధించిన ప్రగతి ఏమిటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కాకినాడ మినహా, తూర్పు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో కార్యాలయాల్లో వసతుల లేమి, సౌకర్యాలు లేక అధికార సిబ్బందితో పాటు ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అమలాపురంలో కొన్ని, ముమ్మిడి వరంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో కలెక్టరు కార్యాలయానికి రవాణా సౌకర్యాలు లేక అర్జీ దారులకు అవస్థలు తప్పడంలేదు. సిబ్బంది కొరత, పర్మినెంట్ సిబ్బంది లేకపోవటంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో పలు శాఖాధిపతులు నెట్టుకొస్తున్నారు. మరో వైపు సచివాయాల్లో సేవలు నేతి బీర చందంగా మారాయి. ప్రతి వారం నిర్వహించే స్పందన కార్యక్రమాలల్లో అర్జీదారుల సంఖ్య నానాటికి పెరగటం ప్రస్తుత దుస్థితిని అద్దం పడు తోంది. ఇప్పటికైనా సేవలు మరింత చేరువ చేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలుకు కసరత్తులు మొదలు

జిల్లాలో రబీ పంట తుది దశకు వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యధిక మండలాల్లో కోతలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం అవుతోంది. ఉమ్మడి జిల్లాల్లో 12 లక్షల టన్నుల నుంచి 15 లక్షల టన్నులు కొనుగోలు చేయనున్నట్లు

గోదారి గలగలలు

అధికారులు వేర్వేరుగా ప్రకటించారు. ఏప్రిల్ ఒకటి నుంచి కొనుగోల్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో గత అనుభవాలను రైతులు గుర్తు చేసుకుంటున్నారు. గత ఏడాది గన్ని బ్యాగ్‌ల కొరత, సాంకేతిక సమస్యలతో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో లక్ష్యాన్ని చేరుకోవటానికి ఇబ్బం దులు తప్పలేదు.ఈ సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు ఎటువంటి చర్యలు చేపట్టారో ఆచరణలో తేలనుంది. మరో వైపు రైతుల ఎక్కువగా వరిలో బోండాలు సాగు చేశారు. అయితే ప్రభుత్వం సన్నాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెబుతోంది. ప్రభుత్వం పునరా లోచించకపోతే అధిక సంఖ్యలో రైతులు నష్టపోయే పరిస్థి తులు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వివరించి బోండాలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఏమేరకు చొరవ చూపనుందో వేచి చూడాల్సి ఉంది.

ప్రజా ప్రతినిధులకు గడప గండం

ప్రజాప్రతినిధులకు గడప గండం మొదలైంది. జగనన్నకు చెబుదాం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విదితమే. ఈ వారం ఆరంభంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సానుకూల పరిణామాలు రావటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రతి రెండు లేక మూడు నెలలకోసారి సమీక్షా సమావేశాలు నిర్వహించటం గడప గడపకు కార్యక్రమంలో వెనుకబడ్డారంటూ సమీక్షించటంతో ఎంఎల్ఏలు సైతం చిగురుటాకుల్లా వణికిపోయారు. ప్రభుత్వం ప్రైవేట్ నిఘా సంస్థల ద్వారా సమాచారం సేకరించి ర్యాంకింగ్‌లు ఇవ్వటం, రాబోయే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేమని చెప్పటం వంటి పరిణామాలు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. అయితే తాజా సమావేశంలో ఎవ్వరినీ వదులుకోను అని ముఖ్యమంత్రి చెప్పటం కొంత ఊరట నిచ్చింది. ఈ మార్పునకు ఎంఎల్‌సి ఫలితాలు తలకిందులవటమే కారణమనే గుస గుసలు విన్పిస్తున్నాయి. తాజాగా జగనన్నకు చెబుదాం పేరుతో చేపట్టిన కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన నాయకులకు చెమటలు పట్టిస్తున్నాయి. మా సమస్యలు వినండి అంటూ మొరపెట్టు కోవటంతో గడిచిన నాలుగేళ్లలో సాధించింది ఏమిటనే ప్రశ్న అధికార పార్టీలోనూ తలెత్తుతోంది. ఇప్పటికైనా పాలకులు తమ పరిపాలను సమీక్షించుకుని ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

చర్చనీయాంశంగా అధికారుల బదిలీలు

జిల్లాలో ఉన్నతాధికారులు బదిలీల ప్రచారం ఉద్యోగ వర్గాల్లో గత వారం రోజులుగా ఉత్కంఠ నెలకొంది. వారాంతంలో ప్రభుత్వం దీనికి తెరదించుతూ జీవోను విడుదల చేసింది. ఒక రోజు వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్‌లను, ఐపిఎస్‌లను ప్రభుత్వం బదిలీలు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో మూడు జిల్లాలకు ఎస్‌పిలు రానున్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఇప్పటి వరకూ ఇన్ఛార్జిగా ఉన్న ఎస్‌పి పూర్తి బాధ్యతలు తీసుకోనున్నారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉంటాయనే ఈ పరిస్థితుల్లో తాజా బదిలీలు మరింత చర్చనీయాంశం అయ్యాయి. ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న క్రైం రేటును కొత్త ఎస్‌పిలు ఏ మేరకు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

ఆదిత్య ఫార్మసీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసి కళాశాలకు చెందిన 6 వ సంవత్సరం ఫార్మా. డి. విద్యార్థుల ఆధ్వర్యంలో రాజానగరం సచివాలయం-1 వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజానగరం జి.ఎస్.ఎల్. ఆసుపత్రి డాక్టర్ అన్నపూర్ణ యల్లా, డాక్టర్ సోమనాథ్ దాస్, గాంధీ ఆసుపత్రి డాక్టర్ కృష్ణ సందీప్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సల హాలను అందించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, గైనిక్ సమస్యలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించి తగిన మందులు, శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. శిబిరంలో 166 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశంకర్, కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామికి రూ.4 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 3,42,710, అన్నదానం విరాళాల ద్వారా రూ 55,857, కేశ ఖండన ద్వారా రూ 8,350 ఆదాయం లభించిందని ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిం చామన్నారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహన్‌రావు, సత్య నారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, గ్రామస్తులు యాత్రికులకు వివిధ రకాల సేవలందించారన్నారు.

భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న బొడ్డు వెంకటరమణ చౌదరి

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సామర్లకోట

పెదపూడి గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో ఇటీవల జరిగిన పేలుళ్ల సంఘటనలో మతిచెందిన పల్లపాటి శేషారావు, దోకుబుర్ర రాజు కుటుంబాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, తేదేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళి శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ప్రభుత్వ సాయం మంజూరుకు కషి చేస్తామని, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యా అవకాశాలు పిల్లలకు కల్పిస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి, గుణ్ణం చంద్రమౌళిలు వేరువేరుగా కుటుంబాలకు రూ. పదివేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, తాతపూడి కష్ణబాబు, పోలిపల్లి బాబీ, మెండెం సర్రయ్య, అడబాల చిట్టిబాబు, కాళ్ళ రవీంద్ర, గోల్తీ సత్యనారాయణ, ఎంఆర్పిఎస్ నాయకులు కాపవరపు కుమార్, గోలి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

10న కాకినాడ ఐటిఐలో అప్రెంటిస్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పలు కంపెనీల్లో ఉన్న అప్రెం టీస్ ఖాళీల భర్తీ కోసం ఈనెల 10న కాకినాడ ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎంవిజి వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో పలు పరి శ్రమలు, కంపెనీల్లో ఉన్న అప్రెంటీస్ ఖాళీలను ప్రైమ్ మినిస్టర్ నేషనల్ అప్రెంటీస్ మేళా-ఏప్రిల్ 2023 ద్వారా ప్రభుత్వం భర్తీ నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో ఉత్తీర్ణత సాధించి ఎన్‌టిటిసి సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులు హాజరుకావాలని కోరారు. జిల్లాలో ప్రముఖ పరిశ్రమలకు అవసరమైన ట్రేడుల్లో అప్రెంటి స్ ట్రైనీలను ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేసుకుంటారన్నారు. విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో 10వ తేదీ ఉదయం 9 గంటలకు కాకినాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ వర్మ కోరారు.

పలువురికి దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీలో ఇటీవల చోడే రామలింగయ్య చౌదరి మరణించడంతో కుమారుడు శ్రీనివాసును, గాడి మొగలో లంకే వీర్రాజు మృతిచెందడంతో ఆయన కుమారుడు వీరబాబును, నీలపల్లి చెక్కావారి పేటలో బురదకవి వెంకటేశ్వరరావు భార్య, కుమారుడు రమేష్‌లను మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం పరామర్శించారు. నేరెళ్ళంకలో వస్కా వెంకాయమ్మ కుమారుడు రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ధూళిపూడి వెంకట రమణ, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, పొన్న మండ రామలక్ష్మి, దంగేటి సూరిబాబు, వీరన్న, తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి-మండపేట

వాహనదారులు రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పట్టణ ఎస్ఐ అశోక్ అన్నారు. శనివారం స్థానిక కలువపువ్వు సెంటర్లో ఆయన తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఆలోచనతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని చెప్పారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు లేని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడుపుతుండం తదితర 11 మంది వాహనదారులకు రూ.2,885 జరిమానా తెలిపారు.

వాహనదారునికి జరిమానా విధిస్తున్న ఎస్ఐ అశోక్

అంబేద్కర్ కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ

శంకుస్థాపన చేస్తున్న ఎంపి గీత, ఎంఎల్ఎ కన్నబాబు

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలో అంబేద్కర్ కల్యాణ మండపం నిర్మాణానికి శని వారం ఎంపి వంగా గీత, రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు భూమి పూజ చేశారు. కల్యాణమండపం నిర్మాణానికి కృషి చేసిన ఎంఎల్ఎ కన్నబాబుకు, సర్పంచ్ ఆశాజ్యోతి లోహిదాస్, పంచాయతీ సభ్యులకు కరప మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం తరుపున గిడ్ల వీరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోని జడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, కురసాల సత్యనారాయణ, చింత ఈశ్వర రావు, వేలంగి సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, రాష్ట్ర నెడ్కాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

వరుపుల రాజా చిత్రం పటం వద్ద టిడిపి నాయకుల నివాళి

వరుపుల రాజా కుటుంబానికి సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

డిసిసిబి మాజీ చైర్మన్, కీశే. వరుపుల రాజా కుటుంబానికి టిడిపి అధిష్టానం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వాత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు) బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. ఈ మేరకు శనివారం ప్రతిపాడు లోని రాజా నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజా సతీమణి సత్య ప్రభను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం రాజ కుటుంబంపై గల నమ్మకంతో సత్య ప్రభను ఇన్చార్జిగా నియమించింది అన్నారు. రానున్న ఎన్నికల్లో సత్యప్రభ విజయానికి కార్యకర్తలు స్థానిక నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జ్యోతులు పెద్దబాబు, మూది నారాయణస్వామి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

గొలుసు దొంగల అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీలో ఇటీవల జరిగిన గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. తాళ్లరేవు పెద్ద వెంకన్న బాబు గుడి వద్ద ఇద్దరు వ్యక్తులు అటుగా వెళ్తున్న ఒక వృద్ధురాలి మెడలోని బంగారం గొలుసును తెంపుకుని పారిపోతుండుంగా చుట్టుపక్కల వారి సహాయంతో పట్టుకున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దార్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు జార్జి పేట గ్రామానికి చెందిన దాసరి నాగరాజు, యానాంకు చెందిన జగతాని సురేష్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

శేషారావుకు పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన చీమల శేషారావును కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ శనివారం కలిసి పరామర్శించారు. ఇటీవల శేషారావు కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మండపేట

స్థానిక అపోస్థలిక్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చైర్మన్ అంగర ప్రసాద్ పాల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకుని 1వ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు స్కూల్ చైర్మన్ ప్రసాద్ పాల్ పరిమళసుధ దంపతులు, స్కూల్ డైరెక్టర్ లు బాదం సూర్య ప్రకాష్, ప్రభుతేజలు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉన్నత చదువుకు ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ డి.గోవిందు, డేవిడ్ పాల్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ జోషఫ్, ఉపాధ్యాయులు కిషోర్, కిరణ్ కుమార్, వినయ్ బాబు, ప్రసన్న, సుప్రియ, పుష్ప రాణి, హారిక, జెసికా, రోజా, శ్రీష్మ, ముంతాజ్, సంధ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారికి సర్టిఫికెట్ అందజేస్తున్న డైరెక్టర్ ప్రసాద్ పాల్

బ్రాహ్మణ సేవా సంఘ కమిటీ ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక శని వారం స్థానిక రామా రావు పేట లోని బ్రాహ్మణ కల్యాణ మండపంలో ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా జమ్మి కృష్ణారావు, అధ్యక్షులుగా చర్ల రామారావు, కార్యదర్శిగా రావులపర్తి విజయ్, ఉపాధ్యక్షులుగా నిడసన మెట్ల తిమ్మాజీ, అయినాపురపు సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా మిరియాల తిరుమలరావు,సింగరాజు పద్మనాభం,కోశాధికారిగా ధూళిపాల పాల శంకరం లు ఎంపికయ్యారు. గౌరవ సలహాదారులుగా అళక్కి కృష్ణ, కొత్తపల్లి నరసింహం, అనివెళ్ళ శాస్త్రి, పానంగిపల్లి చలపతిరావులతోపాటు మరో 14 మంది కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళ్యాణ మండపం మేనేజర్ మండా అప్పారావు పాల్గొన్నారు.

రామారావు

ఎంపిటిసి సభ్యునికి మాతృవియోగం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వాకతిప్ప గ్రామ ఎంపిటిసి సభ్యుడు కుంచె ప్రసన్న కుమార్ తల్లి కుంచె కాంతమ్మ శనివారం మృతి చెందారు. ప్రసన్నకుమార్, ఆయన కుటుంబ సభ్యులను జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి, మాదే ప్రసాదరావు, మత్తాల మధుసూదనరావు, మాజీ సర్పంచ్ సాకా శ్రీనివాసరావు తదితరులు పరామర్శించారు.

నూకాంబిక సన్నిధిలో నటుడు రైజింగ్ రాజు

ప్రజాశక్తి - ఆలమూరు

జబర్దస్త్ కామెడీ యాక్టర్ రైజింగ్ రాజు చింతలూరు నూకాంబిక అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి, ధర్మకర్తల మండలి చైర్మన్ సూరిబాబులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా కష్టపడితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు అన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. No. 26/2021
Between:
ADDANKI SATHISH VARMA AND OTHERS ...Plaintiff
and
THE MUNICIPAL CORPORATION, KAKINADA REP. BY ITS COMMISSIONER AND OTHERS ...Defendants
To,
D_5 : Vakada Veera Venkata Satyanarayana Murthy, S/o. V. Somaraju, Hindu, Aged 60 Years, Civil Contractor, R/o. Kondayyapalem, Kakinada, Kakinada JCJC.
D_7 : Kandikonda Govindarajulu, S/o. K. Satyanarayana, Hindu, Aged 50 Years, Private Employee, R/o. D.No. 1-21-23, Near Old Railway Gate, Kondayyapalem, Kakinada, Kakinada JCJC.
D_9 : Karri Anantha, D/o. Sriranga, Hindu, Aged 50 Years, Social Worker, R/o. D.No. 65-17-31, Kanaka Mahalakshmi Street, Kondayyapalem, Kakinada Kakinada JCJC.
సదరు పై నెంబరు గ్రంధమున యిందలి 5, 7 మరియు 9 ప్రతివాదులకు ఎన్నిమార్లు దావా సమన్లు జారీ చేసియున్నప్పటికీనీ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనగా కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 18-04-2023 సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టువారు ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరు కావల్సిందిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
M.R. SHARIEF
P. SATISH KUMAR, Advocates
D.No. 12-2-25, Dantuvari Street
KAKINADA. Cell: 99486 66679

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
I.A. 825/2019; A.S. 25/2017
Between:
VYTLA TARAK ...Petitioner / Appellant
and
SIRIGINEEDI VEERANNA NAIDU & OTHERS ...Respondent / Respondents
To,
R_4 : Magapu Sujatha, W/o. (Late) Babji, Age 49 Yrs., R/o. B. Kothuru, Pithapuram.
R_5 : Magapu Jyothi, D/o. (Late) Babji, Age 30 Yrs., R/o. B. Kothuru, Pithapuram.
R_6 : Magapu Varalakshmi, D/o. (Late) Babji, Age 26 Yrs., R/o. B. Kothuru, Pithapuram.
పిటీషనర్ దాఖలు చేసిన పై పిటీషన్ I.A. 825/2019 in A.S. 25/2017లో Respondent No. 3 Garaga Gangarao గారు మరణించిన కారణంగా వారి వారసులు Respondents No. 7 to 9 చేర్చమని దాఖలు చేయు పిటీషన్ I.A. 825/2019లో మీరు అనగా Respondents No. 4 to 6, కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసు పంపించినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు ఆజ్ఞ ప్రకారం ఈ ప్రకటన ద్వారా **ది. 14-06-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి యెదుట స్వయంగా కానీ లేదా మీ వకీలు గారి ద్వారా కానీ హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో శ్రీ కోర్టువారు తీర్మానము చేయదురు అని తెలియజేయడమైనది.
పులవర్తి శ్రీరామచంద్రమూర్తి, B.Com., B.L.
అడ్వకేట్
కాకినాడ.
కాకినాడ.
ది.09-04-2023 ఫోన్ : 0884-237498

దస్తావేజులు పోయినవి
తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ మండలం, కాతేరు గ్రామమునకు చెందిన లేటు గేదెల శివరామకృష్ణ, తండ్రి: లేటు గేదెల లక్ష్మణరావు, తల్లి: గేదెల సత్యవతి, భార్య: గేదెల ప్రసన్న కుమారి గార్లకు చెందిన **ఒరిజినల్ దస్తావేజు నెం.3198/2018, తేదీ 30-06-2018** తేదీన పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు మరియు సంబంధించిన లింకు దస్తావేజులు రాజానగరం నుండి ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసునకు తెలియజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.
GEDELA SATYAVATHI
C/o. Gedela Lakshmana Rao,
#122-1-591, Katheru, Near Fourth Bridge,
Rajamahendravaram (Rural),
East Godavari Dist., A.P.
Cell: 93929 75809

మహారాజశ్రీ 10వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC ST కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No. 555/2019
Between:
Manchineella Veera Venkata Satyanarayana, S/o. Adinarayana, Hindu, age 26 Years, R/o. D.N. 1-96, Surampale, Gandepalli Mandal, E.G.District, P.J.C.J., 533437.
...Petitioner
AND
Challa Appa Rao and Others
...Respondents
R-2) B.Veera Venkata Prasad, S/o. Surya Rao, Hindu, age 50 Years, Owner of Tractor cum Trailer bearing No. AP 05 T2520 and AP 05 TU 5653, R/. D.No. 16-4-10, Peddapuram Post & Mandal, E.G.District, P.J.C.J.
పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.20-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వి.రమణారావు
రాజమండ్రి, బి.మైథిలి, అడ్వకేట్స్,
08-04-2023. రాజమండ్రి.